లాభాల బాటలో తుర్కయంజాల్ సహకార సంఘం


సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ సత్తయ్య

హయత్‌నగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడం వల్లే సంఘం లాభాల బాటలో పయణిస్తుందని టీజీ కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. మంగళవారం మన్నెగూడలోని జేఎంఆర్ గార్డెన్‌లో జరిగిన 53వ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఆర్థిక సంవత్సరంలో సంఘం రూ. 5.4 కోట్ల నికర లాభం ఆర్జించినట్లు తెలిపారు. సహకార సంఘం ఏర్పాటు అయి 50 సంవత్సరాలు గడుస్తున్నందున్న మాజీ చైర్మన్లు సంరెడ్డి బాల్‌రెడ్డి, కొంతం మల్లారెడ్డిలను సత్తయ్య శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాగన్నగూడ మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, సంఘం మాజీ వైస్ చైర్మన్ రాంరెడ్డి, పర్సన్ ఇన్‌చార్జి కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

రైతులు ఎఫ్‌పీఓ పథకంలో చేరండి


సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కృష్ణారెడ్డి

హయత్‌నగర్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులు రూ. 2వేలు చెల్లించి కేంద్రం ప్రవేశపెట్టిన ఎఫ్‌పీఓ (ఫార్మర్ ప్రోడ్యూస్ ఆర్గనైజేషన్)లో సభ్యత్వం తీసుకోవాలని హయత్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చామ కృష్ణారెడ్డి కోరారు. మంగళవారం హయత్‌నగర్‌లోని సహకార సంఘం భవనంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పథకం ద్వారా రైతులు పండించిన పంటను నేరుగా ఎక్కడైనా విక్రయించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. భూమి లేని రైతులు, చనిపోయిన రైతుల సభ్యత్వం తీసి వేయాలని సభలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఢిల్లీ విజయలక్ష్మి, డైరక్టర్లు రాజశేఖర్‌రావు, నర్సింహారెడ్డి, అంజయ్య, జగన్‌మోహన్‌రెడ్డి, యాదమ్మ పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరేద్దాం

● రంగారెడ్డి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): త్వరలో జరుగనున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండాను ఎగరవేద్దామని ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే, రంగారెడ్డి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం అబ్దుల్లాపూర్‌మెట్‌లో జరిగిన మండల ముఖ్యనాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, వార్డు అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ మోసాలపై బాకీ కార్డు ఉద్యమాన్ని ప్రజలకు వివరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొత్త కిషన్‌గౌడ్, జక్క రాంరెడ్డి, నోముల జగదీశ్వర్, పూజారి చక్రవర్తిగౌడ్, తొర్పునూరి ధనుంజయగౌడ్, చెరుకు కిరణ్‌కుమార్‌గౌడ్, సీక సాయికుమార్‌గౌడ్, గౌరీశంకర్‌చారి, రాధకృష్ణ, రంగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, ఆయా గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడికి పరామర్శ


బాలశివుడిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఇనాంగూడ బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల బాలశివుడు కుటుంబాన్ని ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. వారం రోజుల క్రితం బాలశివుడు తండ్రి పిట్టల సత్తయ్య మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి బాలశివుడిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకుడు జక్క రాంరెడ్డి, కిషన్‌గౌడ్, చక్రవర్తిగౌడ్, జీవన్‌రెడ్డి, ఆగమయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సల్లంగ సూడమ్మా.. సద్దుల బతుకమ్మా..!

● వాడవాడలా సద్దుల బతుకమ్మ సంబరాలు


జిల్లెలగూడ గాయత్రీనగర్‌లో ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాల్లో ఎమ్మెల్యే సబితారెడ్డి తదితరులు


బాలాపూర్ సాయినగర్‌లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాజీ మేయర్ పారిజాతానర్సింహారెడ్డి


ఎల్బీనగర్‌లోని యువేరా హైట్స్‌లో బతుకమ్మ సంబరాలలో మహిళలు, చిన్నారులు

ఎల్బీనగర్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): సద్దుల బతుకమ్మ వేడుకలను ఆర్కేపురం, ఎల్బీనగర్, సరూర్‌నగర్, బాలాపూర్, హయత్‌నగర్, మీర్‌పేట్, బడంగ్‌పేట్, మన్సూరాబాద్, నాగోల్, చంపాపేట, దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట్, సైదాబాద్, వనస్థలిపురం, పెద్దఅంబర్‌పేట్, కొత్తపేట తదితర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సద్దుల బతుకమ్మా.. మమ్మల్ని సల్లంగ సూడమ్మా అని కొలుస్తూ, పాటలు పాడుతూ మహిళలు బతుకమ్మ ఆడారు.


నాగోల్‌లో జరిగిన బతుకమ్మ ఉత్సవాల్లో ఉప్పల స్వప్న, ఉప్పల శార్వారీ, మహిళలు


నాగోల్ రాక్‌టౌన్‌కాలనీ అధ్యక్షుడు ఎర్ర వినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో కాలనీ మహిళలు


పెద్దఅంబర్‌పేట్ శాంతినగర్‌లో బతుకమ్మలతో మహిళలు


శివగంగ కాలనీలో బతుకమ్మ వేడుకలను తిలకిస్తున్న కార్పొరేటర్ పవన్ కుమార్


క్రిస్టల్ విల్లాస్‌లో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు


హస్తినాపురం డివిజన్ అగ్రికల్చర్‌కాలనీలో సద్దుల బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న మహిళలు

జర్మనీలో నా భర్త అచూకీ కనిపెట్టండి

● ప్రజావాణిలో ఓ మహిళ కెనడా నుంచి వినతి

హైదరాబాద్/బేగంపేట్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): తన భర్త చెప్పా పెట్టకుండా ఇంటి నుంచి జర్మనీకి వెళ్లిపోయాడని.. కెనడాలో నివాసముంటున్న మహిళ ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. భర్త ముజామిన్ గులాబ్ నాయక్ ఆచూకీ కనిపెట్టి న్యాయం చేయాలని కోరుతూ.. షబానా నస్రీన్ అహ్మద్ అనే మహిళ మంగళవారం ఓల్డ్ మలక్‌పేట్‌లో ఉంటోన్న తన తల్లి ద్వారా వినతిపత్రం ఇప్పించింది. హైదరాబాద్‌కు చెందిన నస్రీన్‌కు ఆరేళ్ల క్రితం కర్ణాటకకు చెందిన ముజామిల్‌తో వివాహమైంది. అనంతరం వారు కెనడాకు వెళ్లిపోయారు. దంపతులకు నాలుగేళ్ల కూతురు ఉంది. కొన్ని నెలల తర్వాత భర్త చెప్పకుండా జర్మనీ వెళ్లిపోయాడు. దీంతో కెనడా నుంచి నస్రీన్ తన కూతురితో సహా భారత్‌కు రావాలంటే.. డాక్యుమెంట్లపై తండ్రి సంతకం లేకపోవడంతో వీసా సమస్యలు ఎదురవుతున్నాయి. జరిగిన సంఘటనపై న్యాయం చేయాలని కోరుతూ నస్రీన్ తల్లి సైదా ప్రజావాణిలో వినతిపత్రాన్ని అందజేసింది. దీనిపై ప్రజావాణి ఇన్‌చార్జి జి.చిన్నారెడ్డి.. సీఎంవో ముఖ్యకార్యదర్శి శేషాద్రి స్పందించారు. వారి ఆదేశాల మేరకు.. జర్మనీ, కెనడా, భారత్ ఎంబసీలకు, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖకు సచివాలయ ఎన్నారై విభాగం అధికారులు లేఖలు రాశారు. సమగ్ర దర్యాప్తు చేసి, వీలైనంతా త్వరగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు


ప్రశాంత్‌నగర్‌లోని కనకదుర్గమ్మ ఆలయంలో చండీహోమంలో పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి రామకృష్ణా రెడ్డి దంపతులు


మీర్‌పేట్ నందిహిల్స్‌లో దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే సబితారెడ్డి


కృష్ణానగర్‌లో అమ్మవారి మండపంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి దంపతులు


వాణినగర్‌లో మండపంలో కార్పొరేటర్ శ్వేతారెడ్డి దంపతులు, మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీనివాస్


సైదాబాద్ బస్తీ దుర్గామాతను దర్శించుకున్న కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌చార్జి అక్బర్, బ్లాక్ అధ్యక్షుడు మదన్‌బాబు, కృష్ణ తదితరులు


హస్తినాపురం డివిజన్‌లోని అయ్యప్ప స్వామి ఆలయంలో దుర్గామాతకు పూజలు చేస్తున్న కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి తదితరులు


పూసలబస్తీ అమ్మవారి మండపంలో కార్పొరేటర్ అరుణారవిందర్ రెడ్డి దంపతులు

వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

చాదర్‌ఘాట్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): మూసీ వరద ఉగ్ర ప్రవాహానికి సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన మూసానగర్ పరిసర బస్తీలకు చెందిన నిరుపేద కుటుంబాలకు మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల నిత్యావసర సరుకులు, వంట సామగ్రి పంపిణీ చేశారు. మంగళవారం చాదర్‌ఘాట్‌లోని ఇంపీరియల్ గ్రాండ్‌లో చాదర్‌ఘాట్ కాజ్‌వే బ్రిడ్జి పక్కనున్న మూసానగర్, రసూల్‌పుర, వినాయకవీధి బస్తీలకు చెందిన దాదాపు 350 మంది నిరుపేద కుటుంబాలకు ఎంఐఎం ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, వంట సామగ్రితోపాటు బెడ్‌షీట్, బ్లాంకెట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు షేక్ మోహీయుద్దీన్ అబ్రార్, సయ్యద్ అలీం, అనాస్ ఖాద్రీ పాల్గొన్నారు.

పకడ్బందీగా స్థానిక ఎన్నికలు

● అమల్లోకి ప్రవర్తనా నియమావళి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలను జిల్లాల్లో ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ రాకతో జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసకుంటామని హెచ్చరించారు. అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. అనుమతి లేకుండా వాల్‌రైటింగ్స్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫొటోలు ఏర్పాటు చేస్తే తొలగిస్తామన్నారు.

ప్రత్యంగిరా దేవిని..



రైటప్: ఆర్కేపురంలోని కుర్తాలపీఠం శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయాన్ని సందర్శించిన ప్రముఖ చలనచిత్ర దర్శకులువంశీ పైడిపల్లి దంపతులకు జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ కార్యదర్శి మునిపల్లె శ్రీనివాస్ దంపతులు

- ఎల్బీనగర్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి)

ఆయుధ పూజ



దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం కార్ హెడ్ క్వార్టర్ అంబర్‌పేటలో ఆయుధ పూజ, మోటర్ వెహికల్ సెక్షన్‌లో వాహన పూజలను నిర్వహించిన రాచకొండ సీపీ సుధీర్ బాబు

-హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి)

సన్మానం



బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన కుండే గణేష్‌ను చంపాపేట డివిజన్ కుమ్మరిబస్తీకి చెందిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు సిల్వేరు అనిల్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

- చంపాపేట, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి)

చీరలు పంపిణీ



దసరాను పురస్కరించుకుని ఆర్కేపురం డివిజన్ పరిధిలో వివిధ విభాగాలు, దేవాలయాలలో పనిచేసే మహిళా కార్మికులకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి చీరలు పంపిణీ చేశారు.

- ఎల్బీనగర్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి)

జువెనైల్ హోం నుంచి బాలుడు పరార్

సైదాబాద్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): జువెనైల్ హోం నుంచి బాలుడు పారిపోయాడని హోం సూపరింటెండెంట్ సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దొంగతనం కేసు విచారణ ఎదుర్కొంటున్న బాలుడు(16)ని రైల్వే పోలీసులు సైదాబాద్‌లోని జువెనైల్ హోంలో ఉంచారు. సోమవారం సాయంత్రం హోం ఆవరణలో ప్లెగ్రౌండ్‌లో ఇతరులతో ఆడుకుంటూ అదను చూసి పారిపోయాడు.

వృద్ధురాలిపై కానిస్టేబుల్ దాష్టీకం

● మాదన్నపేట పీఎస్‌లో కేసు

సైదాబాద్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): ఇంటి ముందు పార్కు చేసిన కారుపై కుక్క మలవిసర్జన చేయడంతో ప్రశ్నించిన ఓ వృద్ధురాలిపై కానిస్టేబుల్ దగ్గరుండి కుటుంబసభ్యులతో దాడి చేయించిన ఘటనపై మాదన్నపేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. మంగళవారం ఉదయం మాదన్నపేటలో సువర్ణ(60) అనే వృద్ధురాలు ఇంటి ముందు ఆమె కుమారుడు కారు పార్క్ చేసి వెళ్లాడు. ఇంటి పక్కనే నివసించే చిక్కడపల్లి పీఎస్‌లో విధులు నిర్వహించే కానిస్టేబుల్ చంద్రకాంత్ కుక్కను బయట తిప్పుతుండగా కారుపై మలవిసర్జన చేసింది. ఇది చూసిన సువర్ణ కానిస్టేబుల్‌ను నీలదీయడంతో గొడవకు దారితీసింది. విషయం తెలుసుకున్న కానిస్టేబుల్ సోదరి, భార్య వచ్చి వృద్ధురాలిపై దాడి చేశారు. ఈ ఘటనలో గాయపడ్డ వృద్ధురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మాదన్నపేట ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు తెలిపారు.



రాచకొండ సీపీ కార్యాలయంలో మంగళవారం ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఘనంగా సత్కరించిన అడ్మిన్ డీసీపీ ఇందిర, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, అశోక్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ నాయుడు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్. భద్రారెడ్డి, కో ఆపరేటివ్ డైరెక్టర్ సువర్ణ

-హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి)



బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్‌కు చెందిన బీజేపీ రాష్ట్ర నాయకుడు కొలన్ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నేతలు కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కరీంనగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

- సరూర్‌నగర్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి)